# శిల్పరేఖ

-అరిగె రామయ్య

ఇది ముప్పైఏ అయిదేళ్ల క్రితం మాట!

కాకపోతే మొన్నీమధ్యన ఏదో పని వుండి నేను చిన్నప్పుడు పుట్టిపెరిగిన నూజివీడు వెళ్లాను.

అప్పుడు ఠక్కున గుర్తుకు వచ్చింది.

మా గోపాలరావు బాబాయి వస్తానంటే ఆయన కోసం ఎదురు చూస్తూ మా యింటి అరుగు మీద కూర్చున్నాను — రోడ్డు మీద వచ్చే పోయే జనాన్ని చూస్తూ.

మా యింటి ఎదురుగా దొడ్డా ఇంద్రయ్యగారి యింటి అరుగుమీద క్రొత్తగా ఒక మెడికల్ షాపు వెలిసింది.

మా చిన్నప్పుడు అందులో ఒక టైలరు షాపు వుండేది. టైలరు షాపు అనగానే అద్దాల షోకేసులూ, కటింగ్ టేబిలూ మొదలైన అట్టహాసం వుందనుకుంటారేమో!

అందుకని, టైలరుషాపు అనేదానికంటే 'మిషన్‌కొట్టు' అనడం సందర్భోచితంగా వుంటుంది.

'మిషన్‌కొట్టు' అంటే ఒక పాత మిషన్ — క్రింద కూర్చొని బట్టలు కత్తిరించుకోటానికి వీలుగా పాత బల్ల చెక్కా — కుట్టినబట్టలు వెయ్యటానికి ఒక దండెం — కుట్టవచ్చిన క్రొత్తగుడ్డలు పెట్టుకోటానికి ఒక పాత జాజికాయ పెట్టే — ఎండేళప్పుడు త్రాగటానికి ఒక మూల పాత కూజా — కత్తిరించిన బట్టల తుక్కూ, గాలికి పడే రోడ్డు దుమ్ము వూడ్చుకోటానికి ఒక పాత చీపురూ వుండేవి!

బట్టలు కత్తిరించేటప్పుడు క్రింద పాత ఈతాకు చాప మీదా — కుట్టేటప్పుడు ఆ పాత డొక్కు మిషన్ మీదా కూర్చునే ఒక (అప్పటికే) పాతకాలపు టైలరూ వుండేవాడు దాంట్లో.

ఆ టైలరు పేరు బీరం వెంకటేశ్వరరావు. ఆ మిషన్ లాగా అతడూ డొక్కు అయిపోయాడు. సగానికి పైగా తెల్లబడిపోయిన జుట్టును మధ్యపాపిడి తీసేవాడు. బాగా లూజుగా వుండే మాసిపోయిన పైజమా, గూడల మీద రఫ్ తీసిన బారు చొక్కా వేసుకునేవాడు. చొక్కా చేతులు మోచేతుల పైవరకు మడుచుకునేవాడు. చొక్కా జేబుకో, కాలరుకో సూది గ్రుచ్చుకొని, అంకెలు మాసిపోయిన పాత టేపు ఎప్పుడూ మెళ్లో వేసుకొనేవాడు.

నోట్లో చాలా భాగం పళ్లూడిపోవడం వల్ల చప్పిడి దవడలు పడ్డాయి. దానికితోడు అతనికి అరికాళ్లల్లో ఆనలు వుండేవి. అందుకని మడాలు ఎత్తెత్తి నడిచేవాడు. మనిషి ఎత్తుగా, బక్కగా వుండేవాడు. టోటల్‌గా, పీర్లపండుగ వూరేగింపులో వెనుక వరుసలో వుండే పాత పీరులాగా వుండేవాడు!

అది అతని అవుటర్ పిక్చర్ మాత్రమే!

అతని ఇన్నర్ పిక్చర్ — లేక మెంటల్ పిక్చరు కొస్తే — అతడు కసి రసికుడు. ఎప్పుడూ బూతు సంగతులు చెప్పేవాడు. అందుకే, శలవు రోజుల్లో నేనూ, మా స్నేహితులు మల్లేశ్వరరావు, సత్యవర్ధనరావూ అతని మిషన్ కొట్లో కూర్చునేవాళ్లం. అప్పట్లో మేం కుర్రకుంకలం. ఫోర్త్ ఫారమో, ఫిఫ్త్ ఫారమో చదువుతుండేవాళ్లం. అతన్తో మా స్నేహానికి వయస్సు అడ్డు వచ్చేదికాదు. అతను చెప్పే కబుర్లు వింటానికి అతని కొట్లో చేరేవాళ్లం.

మేం అతని పేర్ను కుర్చచేసి బి.వి.రావ్ అని పిలిచేవాళ్లం. అతడు మమ్మల్ని, 'ఏమే — ఏమే!' అని పిలిచేవాడు.

అన్నట్టు, అతను మా వూరికి యిల్లరికపుటల్లుడు. అసలు వాళ్లది బందరు. తాను వయస్సులో వున్నప్పుడు బందర్లో తాను నడిపిన శృంగారం, తన రసికానుభవాలు మాకు కథలుగా చెప్పేవాడు.

ఒక్కమాటలో చెప్పాలంటే — 'చేవ' చచ్చినా, యింకా 'యావ' చావని వృద్ధ రసికుడు. ఇంకాస్త మోటుగా చెప్పాలంటే 'నోటిరంకు' గాడన్నమాట!

ఈ కథంతా ఈ పాయింటు మీదే నడుస్తుంది!

ఇంకో చిన్న విషయం చెపితే — అతని మెంటల్ పిక్చర్ మీకు టోటల్‌గా అర్థమౌతుంది.

ప్రస్తుతం అతని రసికత్వమంతా అతని కత్తెర్లోనే వుంది! (సరిగ్గా వివరణ చెప్పకపోతే మీరు రకరకాలుగా వూహించుకుంటారు!)

పాతకాలపు టైలరవ్వడం వల్లనేమో అతడు కటింగ్స్ అద్భుతంగా చేసేవాడు. ఆడవాళ్ల జాకిట్లు కుట్టడంలో అందెవేసిన చెయ్యి. చెయ్యితిరిగిన టైలరు! అతని కత్తెర డఫేటా సిల్కుగానీ, పేరామూల్ సిల్కుగానీ (అప్పట్లో వచ్చే సిల్కుల పేర్లు) ఆర్గండివాయిల్‌గానీ, గ్లాస్కో, పట్టూ గానీ ఏదైనాగానీ స్రుసుస్రుమని వంకర్లు తిర్గుతూ, టక్‌టక్‌మని కత్తిరించేసేది.

అతని చేతిలో కత్తెర బహు విన్యాసాలు చేసేది. నేల మీద ప్రాకే పాములాగా మెలికలు తిర్గేది. ఆకాశంలో ఎగిరే పిట్టలాగా చక్కర్లు కొట్టేది. పడుచు అమ్మాయి వ్రేళ్లల్లోంచి స్పీడుగా జారే సంక్రాంతి ముగ్గులాగా సొగసు పోకళ్లు పొయ్యేది. ఆకాశంలోని ఇంద్రధాపంలాగా ఆర్చీలు సృష్టించేది.

బి.వి.రావు జాకెట్లు కట్ చేస్తోన్నప్పుడు ప్రక్కన కూర్చొని అతని చేతిలోని కత్తెర వింత విన్యాసాలు చూడడం నాకా రోజుల్లో సరదాగా వుండేది.

అతడొకరోజు వుదయం ఫ్రెష్‌గా ఒక గులాబీ రంగు ఆర్గండివాయిల్ జాకిట్‌ను తదేకదీక్షగా వివిధ కోణాల్లోంచి చూస్తూ ప్రత్యేక శ్రద్ధతో కట్ చేస్తున్నాడు. ఆ రెవిక ముందు వైపు మెడను బాగా ఆర్చీగా కట్ చేస్తూ బోసినవ్వులు నవ్వుకుంటూ, తొడమీద చేత్తో చరుచుకుంటున్నాడు.

అలా కత్తిరించి దాన్ని బల్లమీద పరిచి, చేత్తో సాపు చేసి, మెడ ఆర్చీమీద కొనగోటితో సుతారంగా తాకుతూ వుషారుగా, "చూడవే రాము!" అంటూ నా భుజం మీద చరిచాడు.

నాకర్థం కాలేదు. "ఏంటి" అన్నాను.
దానికి కిసకిసా నవ్వి, "ఈ జాకిట్ ఎవర్దనుకు న్నావు? ఆ పాపాయమ్మది — పాపాయమ్మ తెలవదా? ఆ లారీ డ్రైవరు బుజ్జి లేడూ — ఆడి ముండదే! దాన్ని గుడివాడ నుంచి కొట్టుకువచ్చి కోట మాషిమ్మ



గుడికెదురుగా వున్న పెనుగొండోళ్ల పెంకుటింట్లో పెట్టాడు. ఎప్పుడూ. చూళ్లెదా! ఎర్రగా, ఎత్తుగా, బొద్దుగా మిసమిసలాడుతూ తల్లీ ముండమొయ్యా గుమ్మానికి పరిపడా గుమ్మంలో గుమ్మటంగా నిల బడుతుంది. ఎప్పుడూ చూళ్లేదా?" ఆశ్చర్యంగా అన్నాడు.

మళ్లీ "రెండు పూటలా బళ్లోకెళ్లి సదువుకో డమేగానీ నీకేం తెలియదే రాము! నిన్న రాములు హోటల్లో టీ తాగుదామని వెళ్లుతుంటే గుమ్మంలో నిలబడివుంది. ఈ 'బెంజిబండి' ఎక్కడిదా అని చూస్తూ టీకి వెళ్లా. టీ తాగి వస్తోంటే, 'ఇటు వస్తారా?' అని పిలిచింది. మనల్ని పిలుస్తుందేంటి అనుకుంటూ వెళ్లా. ఈ రవిక కుట్టమని యిచ్చింది. టేపు తెచ్చి కొలతలు తీసుకుంటా అన్నా. నావంక ఎగాదిగా చూసి, 'మేం అట్టా వంటిమీద కొలతలు యిచ్చేవాళ్లం కాదు. ఆది రయిక యిస్తా. అట్టా కుట్టు!' అంది గీరగా ... నీ తల్లి ....

నీ పని యిట్టావుందా అని ఈ జాకిట్టు కట్టిం గులో ఫిట్టింగు పెట్టా! చూళ్లేదా?" అన్నాడు.

ఆ కటింగ్‌లో ఫిట్టింగ్ ఏంటో నాకేం అర్థం కాలేదు.

"మామూలుగానే వుందిగా!" అన్నాను.

"కుర్రకుంకవు నీకేం తెలుస్తుందే ఈ ఫిట్టిగు? ఇదిగో చూడు! ఈ ఆది రయిక మెడ ఎట్టుందో, మనం ఎట్టా కట్టింగు చేశామో సరిగ్గా చూడు!"

చేతులూ, మెడా, మొఖం తుడుచుకుంది. వీపు మీద అరచేతి వెడల్పున చిరిగిన రెవిక చిరుగులోంచి నల్లటి శరీరం, వెలిసిపోయిన ఆకాశంలో మబ్బు ముక్కలాగా వుంది.

వజ్రం కూర్చున్న దగ్గర్నుంచి బి.వి.రావు మిషన్ కొట్టూ, క్రొత్తగుడ్డలు కుట్టివేసిన దండెం కనిపిస్తోంది.

ఆ దండెం మీద వ్రేలాడుతున్న ఎర్రరంగు వాయిలు రవిక మీద వజ్రం దృష్టి పడింది.

ఆ క్రొత్త రవిక వంకా, తన వంటిమీద వున్న ఎరుగుల రెవిక వంకా మార్చి మార్చి చూసుకుంది. కట్టుకునే చీరన్నా ఇంకోటి వుందిగాని, తనకు వంటి మీద వున్న ఆ ఒక్క రెవిక తప్పించి మరో రెవిక లేదు. ఇది కూడా వీపు మీద చిరిగిపోయి, ఎక్కడికక్కడ పిగిలిపోయి వుంది. దీన్నే రెండు మూడు రోజులకొకసారి నీళ్లల్లో ముంచిమేసి గుడిశమీద ఆరేస్తుంది. అది ఆరేవరకు చీరె చెంగు కప్పుకొని వుంటుంది. ఎప్పటికప్పుడు ఇంకో రెవిక కుట్టించుకోవాలనుకుంటుంది. మళ్లీ చేతిలో డబ్బుల్లేక ఎప్పటికప్పుడు వాయిదా వేస్తోంది.

ఊరంతా తిర్గి ఏరుకున్న మామిడిటెంకల్ని మసీదు సాయిబ్బుగారి మేడకి తీసికెళ్లి అమ్మితే వచ్చే డబ్బుల్తో కోమటాయన కొట్లో అన్ని నూకలూ, ఇంత ఉప్పూ, పప్పూ కొనుక్కోటానికే సరిపోతుంది. రెండు పూటలా కడుపాకలి తీర్చుకోడమే 'యమకట్టం'గా వుంది. మరి రయికలేడ్నుంచి కొంటుంది?

తన చూపంతా దండెం మీద వున్న ఆ ఎర్ర రంగు వాయిలు రెవిక మీదే వుంది. అబ్బ, ఆ రంగెంత బాగుందో? మిషనాసుపత్రిలోని దొరల గులాబీ పువ్వుల తోటలాగా వుంది. సాయింకాలపు కెంజాయి రంగు ఆకాశమల్లే వుంది.

దాని మీదనుంచి చూపు త్రిప్పుకోలేకపోతూంది — మనస్సు మళ్లించుకోలేకపోతూంది.

లోపల్నుంచి గుడ్డలు కత్తిరిస్తోన్న కత్తెర చప్పుడు టక్‌టక్‌మని వినిపిస్తోంది.

మెల్లగా లేచి గుమ్మానికానుకొని నిలబడి చూస్తోంది.

బి.వి.రావు వుక్కపోతకు తట్టుకోలేక పైన చొక్కా విప్పేశాడు. లోపల 'రావి ఆకు' మెడ బన్నీను వేసుకొని వున్నాడు. గొంతుక్కూర్చొని సిల్కు రవికల గుడ్డను కత్తిరిస్తోన్నాడు.

ఆ పూల పూల సిల్కు రవికల గుడ్డ వంక కళ్లు ఇంతింత చేసుకొని చూస్తూ, 'ఓలమ్మో, ఎంత బాగుందో!' అనుకుంది.

దండెం మీదున్న ఎర్రరంగు దానికంటే, ఈ 'పూల చిలుకు గుడ్డ' మరీ బాగుంది.

'అబ్బ, ఇసుమంటి రయిక తొడుక్కుంటేనా?' అనుకుంది.

ప్రక్కనుంచి చెమటగబ్బు కొట్టేసరికి బివిరావు తల త్రిప్పి చూశాడు.

తలుపు గుమ్మానికానుకొని నిలబడి, వళ్లంతా కళ్లు చేసుకుని తాను కత్తిరిస్తోన్న సిల్కు గుడ్డ వంకే చూస్తోన్న వజ్రం కనిపించింది.

చిరాగ్గా, "ఏం కావాలి?" అన్నాడు.

ఏం లేదన్నట్లు తల వూగించింది.

"ఫో ఫో!" అని మళ్లీ కటింగ్ పన్లో లీనమైపోయాడు.

ఆ సిల్కు గుడ్డ వంక యింకా అలాగే చూస్తూ, 'ఇసుమంటి రయికలు తొడుక్కోవాలంటే పెట్టి పుట్టుండాలి! నా అసుమంటి దరిద్దెరం మొఖానికి చిలుకు రైకలు కూడానా? అయ్యో, నా రాత!' అనుకుంది.

అలా అనుకుంటూ మెల్లగా అక్కడ్నుంచి కదిలింది.

అప్పటికయితే అక్కడ్నుంచి వెళ్లిపోయిందిగానీ, ఆ రయికుల్ను మాత్రం మనస్సులోంచి తీసేయలేకపోయింది. ఆ సాయంకాలమంతా, ఆ రాత్రంతా ఆ రవికలే కళ్లల్లో మెదులుతున్నాయి. రాత్రి కలలో కూడా ఆ రెవికలే కనిపించాయి ... ఆ రెండు రవికలూ రంగురంగుల పక్షుల్లాగా గాల్లో ఎగురుతున్నట్లు, వాట్ని పట్టుకోటానికి తాను చేతులు చాచి వాటివెంట పరిగెత్తుతున్నట్లూ కలకన్నది.

మళ్ళీ తెల్లారింది. మళ్ళీ ఎండ వచ్చింది. మళ్ళీ నిప్పులు చెరిగింది. తట్ట చంకనేసుకొని మళ్ళీ వజ్రం పొట్టదేవుల్లాటకు వెళ్లింది. పీకిపారేసిన టెంకలు ఏరుకుంటూ మళ్ళీ ఆ వీధికి వచ్చింది. మళ్ళీ బి.వి.రావు మిషన్ కొట్టు అరుగు మీది నీడలోకి వచ్చి కూర్చుంది.

తనకు తెలియకుండానే తన చూపులు మళ్ళీ దండెం మీద నిలిచాయి.

మళ్ళీ, 'ఓలమ్మో!' అనుకుంది.

నిన్నతను కత్తిరిస్తోన్న పూల సిల్కు గుడ్డ ఇయ్యాళ అందమైన రవికగా మారి దండెం ఎక్కి దర్శనం ఇచ్చింది.

నిన్నంతా తన వూహల్లో మెదిలి, తన కళ్లల్లో కదిలి, తన కలలో కనిపించి, తనని మురిపించిన గులాబీ రంగు రెవికా, పూల సిల్కు రవికా — రెండూ ఆ దండెం మీద నుంచి తన వంకే చూస్తోన్నాయి. తనని పలకరిస్తోన్నాయి. తనని రమ్మన్నట్లు పిలుస్తోన్నాయి...

వాట్నే చూస్తూ వజ్రం బొమ్మలాగా నిలబడిపోయింది.

బి.వి.రావుకు మళ్ళీ చెమట గబ్బుకొట్టి చిరాగ్గా తల తిప్పి చూశాడు.

ఎర్రటెండవేళ వీధుల్లో తిరిగి మామిడి టెంకలు ఏరుకునే దాని దగ్గర్నుంచి చె మటగబ్బు కొట్టక సెంటు వాసన వస్తుందా? అత్తరు సువాసన్లు వస్తాయా?

ఇది నిన్నా వచ్చింది — మళ్ళీ ఇవ్వాళా వచ్చింది ఎందుకా అని దాని వంక తేరిపార చూశాడు.

కోక పైకెత్తి బొడ్లోకి దోపుకుంది. నల్లటి కాలి పిక్కలు చెమటతో తడిచి ఇంకా నల్లగా నిగనిగా మెరుస్తోన్నాయి. అవి బలంగా, మోటుగా వున్నాయి. క్రిందకు జారిన కోకపైన వంతి నలుపూ, మురికి నలుపూ కలిసిన నడుం చెమటతో తేవడి తేవడిగా వుంది; గుమ్మానికానుకొని నిలబడడం వల్ల మడత బడి, వంపు తిరిగి వయ్యారంగా వుంది. దాన్లో బోలెడు 'ఆడతనం' వుంది. (అలాటి సన్నటి నాజూకు నడుం కోసం ఈ రోజుల్లో అయినింటి అమ్మగార్లు కారుల్లో బ్యూటీ పార్లర్స్‌కెళ్ళి బోలెడు ఫీజులు పోసి వళ్ళు విరుచుకుంటూ రకరకాల ఎక్సర్సయిజులు చేస్తోన్నారు. ఇలాటి అందమైన నడుంలు మీద పత్రికల్లో శీర్షికలు నడుస్తోన్నాయి ... అది వేరే సంగతి!)

పమిటచెంగు బిర్రుగా నడుంచుట్టూ త్రిప్పి బొడ్లో దోపుకోడం వల్ల వజ్రం బలమైన వక్షద్వయం వ్రటువులు తిరిగాయి. ప్రక్కకు తొలగిన పమిట లోపల్నుంచి పొడుచుకు వస్తోన్న పరువం మీద నుంచి బి.వి.రావు చూపు తిప్పుకోలేకపోయాయి.

వజ్రం శరీరం మీద వున్న మురికికంటే కూడా మురిగ్గా వున్న అతని చూపులు ఆమె వళ్ళంతా తడుముతున్నాయి — ఎక్కడెక్కడో వాలుతున్నాయి.

తన చూపుల్ని దండెం మీద కొత్త రయికల మీదే నిలిపిన వజ్రం అతని మురికిచూపుల్ను, ఆకలి చూపుల్నూ పట్టించుకోలేదు.

దీని చూపు ఆ రవికల మీదే వుందనీ, రవికల మీద మోజుతోనే నిన్నా, మళ్లీ ఇవ్వాళా ఇక్కడికి వచ్చిందని ఆ వృద్ధ రసికశిఖామణి ఇట్టే గ్రహించాడు.

## టికెట్ లెస్ పాసెంజర్

గుంటూరు వేళ్ళైనాన్ స్టాప్ బస్సులో ఎక్కి కూర్చున్నాడు వి.వి. సత్యప్రసాద్ భరాగో. ఇంతలో బస్సు డ్రైవరు బస్సులో వున్న పాసెంజెర్ల నుద్దేశించి "టిక్కెట్టు లేని వాళ్ళందరూ దిగిపొండి!" అంటూ అరిచాడు. "అయితే ముందు మీరే దిగాలి" అంటూ అరిచారు భరాగో. జనం అంతా ఘొల్లున నవ్వారు.

—మంత్రాల రామకృష్ణశర్మ

'రెవిక కావాలా?' అని మెల్లగా - లయగా అడిగాడు.

వజ్రం తల వూపి, "ఎంతవుతుంది?" అంది.

"ఆరు రూపాయిలు!" అన్నాడు.

"ఓలమ్మో!" అని గుండెల మీద చేత్తో తట్టుకుంది. మూడు నిండు తట్టల మామిడి టెంకలంతన్న మాట!

"అన్ని డబ్బుల్లేవా?" అన్నాడు మెల్లగా.

తన దరిద్రానికి కించపడింది. తన బ్రతుకు మీద తనకే రోత పుట్టింది.

లేవన్నట్లు తల వూపింది. బి.వి.రావుకు ఏదో ఆలోచన వచ్చింది.

"నా దగ్గర వేరే విడి ముక్కలున్నాయట్లుంది మూస్తానుండు!" అని జాజికాయి పెట్టె మూత తీశాడు.

అందులోంచి తన బట్టల చుట్టను బయటికి తీశాడు.

దానికి కట్టిన గుడ్డ పీలికను విప్పి కటింగ్ బల్ల మీద పరిచాడు. దాన్లో ఆ బట్టలో, ఈ బట్టలో మిగిలించుకున్న కొత్త ముక్కలు చాలా వున్నాయి. వాటిల్లో ఖరీదైన మంచి రకాల ముక్కలు కూడా వున్నాయి.

ఒక మంచి టఫేలా సిల్కు ముక్క నొకదాన్ని సెలక్టు చేశాడు. ఓరకంటగా వజ్రం వంక చూశాడు. ఆమె దాన్నే చూస్తోంది.

రోడ్డు మీద వాళ్లకి కనిపించకుండా తలుపు కాస్త ఓరగా వేసి, ఆమెను లోపలికి రమ్మని పిలిచాడు.

అమాయకంగా చూ స్తూ లోపలికి వచ్చింది.

పమిటను తీయమన్నాడు.

ఎందుకో అర్థంకాలేదు. అమాయకంగా చూస్తూ, పమిటను ఒక చేత్తో తీసి పట్టుకుంది.

పిటపిటలాడుతున్న ఆమె రొమ్ముల సోకు మీద నుంచి చూపు తిప్పుకోలేకపోయాడు. వీళ్లేం తింటారో ఏమో, ఇంత పొంకంగా, బింకంగా వుంటాయి అనుకున్నాడు.

ఆ టఫేలా సిల్కు ముక్కను ఆమె ఛాతీకి పట్టి, రకరకాల భంగిమల్లో పెట్టి పరీక్షగా చూశాడు. అలా చూస్తోన్నప్పుడు అతడి చేతులు స్వేచ్ఛగా ఆమె రొమ్ముల మీద స్వైర విహారం చేశాయి. కొలతలు చూస్తోన్న వంకన చేతులు అదిమిపెట్టి, వాటి నిండుతనాన్ని, గట్టితనాన్నీ పరీక్ష చేశాడు.

ఆమె మనస్సు సిల్కు రయిక మీదే వున్నందువల్ల అతని మురికిచేష్టలను గ్రహించలేదు.

మళ్ళీ టేప్ తీసుకుని ఆమె ఛాతీ కొలతలు తీసుకున్నాడు. టేప్‌ని అలాగే పట్టుకొని తన చేతుల్ని ఆమె గుండెల కేసి గట్టిగా అదుముతూ ఆమె కళ్లల్లో కళ్లు పెట్టి కొంటెగా చూస్తూ, చిలిపిగా నవ్వాడు.

"ఇది సరిపోతుంది. మరేంటే రెవిక కుట్టమంటావా?" — చేతులు అలాగే వుంచి అడిగాడు.

చూపులూ అలాగే వున్నాయి.

శాస్త్రజ్ఞుడు

'నాసా'లో ప్రధాన శాస్త్రజ్ఞుడు అలెన్ మెనార్ట్ ఒక తమాషా విషయం చెప్పాడు. అపోలో IIను అంతరిక్షంలోకి పంపే ఏర్పాటుజరుగుతున్నాయి. తను ఎంతో శ్రమపడి లెక్కలు వేసి చంద్రగ్రహానికి పయనించవలసిన ఆ అంతరిక్ష నౌకలో ఎంత ఇంధనం నింపాలో చెప్పాడు. ఆ తరువాత ఒక సమావేశానికి హాజరుకావడానికి తన కారులో బయలుదేరితే, పెట్రోలు లేక సగం దారిలోనే కారు ఆగిపోయిందట! అంతరిక్ష నౌకల్లోకి ఎంత ఇంధనం కావాలో చెప్పిన తను, కారులో ఎంత పెట్రోల్ వున్నదీ తెలుసుకోనందుకు తనలో నవ్వుకున్నాడట మెనార్ట్!

— హిమజా రమణ

ఆమెను రాసుకుంటూ నిలబడి, "ఏంటి మరి, కుట్టమంటావా?" అని మళ్ళీ మళ్ళీ అడిగాడు.

"నాకాడ మరన్ని డబ్బుల్లేవు గదండీ!" అమాయకంగా అంది.

అలాటి అమాయకత్వమే కావాలి ఇలాంటి కామాంధులకు.

"నేను డబ్బులియ్యమన్నానా నిన్ను? వూరికే కుట్టి కొత్త రయిక ఇస్తాను. డబ్బులక్కర్లేదు. మరేంటి చెప్పు. ఇష్టమేనా?"

'ఆ' అర్థం వచ్చేటట్లు తల ఎగరేసి నవ్వాడు.

బిత్తరపోతూ అప్పుడతని మొఖం వంక చూసింది. అతని కసి చూపులు చూశాకా అప్పుడు అర్థమైంది — అతనికేం కావాలో, కొత్త రయికకు బదులు తన దగ్గర్నుంచి అతడేం ఆశిస్తున్నాడో?

ఆ ముసలి నక్క మనస్సులోని కోర్కెను తేట తెల్లంగా తెలుసుకుంది.

అతని చేతులు తప్పించి, ఒక్కడుగు వెనక్కి వేసింది.

"చెప్పు మరి. కుట్టనా?" గొప్ప లయగా అన్నాడు.

తన వంటి మీద వున్న రెవిక వంక చూసుకుంది. చాలా ఛండాలంగా వుంది. దీన్ని మలిమి ఆరేసినప్పుడల్లా తను చీరె కొంగు కప్పుకొని, అది ఆరే వరకు గుడిసెలో కూర్చోవటం గుర్తుకువచ్చి వళ్ళంతా కంపరమెత్తింది. మనస్సంతా మోదుగా, పాడు బీడుగా అనిపించింది.

అతని చేతిలోని సిల్కు గుడ్డ వంక చూసింది. పసుపురంగు మీద ఎర్రపూలు, నీలం పూలూ, వూదా రంగు పూలూ చేతులు చాచి తనని పిలుస్తోన్నాయ్. తన శరీరం మీద వాలుతామంటున్నాయి. తనని వూరికే మురిపిస్తోన్నాయి... దాన్ని రయికగా తన వంటి మీద వూహించుకుంది. వళ్లంతా సంబరమైంది. మనస్సంతా పూలు పూసింది.

"ఇష్టమేనా చెప్పు మరి!" మళ్ళీ మళ్ళీ అడుగుతున్నాడు.

ఇష్టమే అన్నట్లు మెల్లగా తల వంచుకొని, కాలి బొటన వ్రేలుతో గచ్చు మీద రాస్తూ నేల చూపులు చూస్తోంది.

పిట్ట వల్లో పడిందిరా అనుకుంటూ ఎగిరి గంతేశాడు.

"నీవుండే దెక్కడా?" అంటూ ఆమె నివాసం గురించి మెల్లగా వివరాలు సేకరించాడు.

డమడమాల తోట్లో, గిలకల బావి దగ్గర రోడ్డు వారగా వున్న గుడిసెలో వంటరిగా వుంటుందని తెలుసుకున్నాడు.

"ఇవ్వాళ కాదుగానీ, దీన్ని రేపు బెమ్మాండంగా కుట్టి, చీకటిపడ్డాక ఏడు గంటలప్పుడు తీసుకొస్తా. నువ్వు గుడిసెలోనే వుంటావుగా?" అన్నాడు.

తల వూపింది.

మళ్ళీ టేపుతో కొలతలు తీసుకునే నెపంతో వజ్రం వంపుసొంపుల్ని తమకంగా తడమసాగాడు. ఎక్కడెక్కడో గిలిగింతలు పెట్టాడు.

"ఏంటండీ మీరు మరీ!" అని అంటుంటే — ఇంకా విజృంభించి, అప్పనంగా దొరికింది గదా అని తన ముసలి చేతుల్తో ఆమె శరీరంతో ఆటలు ఆడుకోసాగాడు.

అంతలోకి ఎవరో రావటం మేలైందిగానీ, లేకపోతే ఇంకేం చేసేవాడో?

* * *

వజ్రం ఖాళీ తట్టని నెత్తి మీద బోర్లించుకుని చిల్లర డబ్బులు లెక్కపెట్టుకుంటూ మసీదు సాయిబ్బుగారి వాముల దొడ్లోంచి రోడ్డు మీదకు వచ్చింది.

ఈ సాయిబ్బుగారి పెళ్లాం బూబమ్మ మా పిసినారిది. ఇన్ని తోటలూ, దొడ్లూ, మేడలూ వున్నా చీకి పారేసిన ఎంగిలి టెంకల బేరాని కొచ్చేసరికి గీసి గీసి బేరమాడుతుంది.

టెంకల్ని ఏ కులానికా కులంగా (రసాలు, బంగినపల్లి, తియ్య మామిడి, పెద్ద మామిడి — ఇలా దేనికదే!) వేరుచేసి కుప్పలు పెట్టాలి. దేనికదే రేటు రసాల టెంకలకు ఇచ్చింది బంగినపల్లికివ్వదు. బంగినపల్లికిచ్చింది తియ్యమామిడి కివ్వదు. ఒక కుప్పలోది ఇంకో కుప్పలోకి కలిసిందంటే వూరుకోదు. ఏరి అవతల పడేయిస్తుంది!

ఇలా కుప్పలు పెట్టుకొని పడిగాపులు పడుతూ కూర్చుంటే — అప్పుడు తీరిగ్గా డాబా పైనుంచి సిల్కు చీర ముసుగు సవరించుకుంటూ, తాంబూలం సేవిస్తూ తాపీగా క్రిందకి దిగివస్తుంది.

ప్రతి వంద టెంకలకు 'రెండు చేతులు' బూబమ్మకి వుల్సాగా ఇవ్వాలి. 'ఒక చెయ్యి' తీసుకోండమ్మా అంటే ససేమిరా వప్పుకోదు. రోడ్లన్నీ తిరిగి ఏరుకొచ్చిన ఆ ఎంగిలి టెంకల్లోనే ఈమెకు 'కొసరు' కావాలన్నమాట!

... పొద్దుట్నుంచీ తిరిగి టెంకలు ఏరుకుంటే రూపాయి పావలా వచ్చింది. దీంట్లో నూకలు ఏం కొంటా, వుప్పు, మిరపకాయి ఏం కొంటా, నూనె ఏం కొంటా, వంటి మీదకు రయికలేం కొంటా

అనుకుంది... అందుకే ఆ మిషన్ కొట్టాయన కొత్త రైక ఆశ మాపించే తలికి, గుడిసె కొస్తనంటే గతిలేక వప్పుకుంది... ఏం బతుకులో అనుకుంటూ కోవటి సత్యం కొట్టుకాడికి వచ్చింది.

కోవటి సత్యం కొట్టు ఎప్పుడూ రద్దీగా వుంటుంది. 'ఓ సత్తియ్యగారూ, నాకు అర్థశేరు నూకలు పొయ్యి — నాకు పావలా మంచి నుయిన పొయ్యి — బేడ కందిపప్పు, అర్దణా వుప్పు — అణా కిరిసినాయిలు పొయ్యి...' అంటూ జనం మూగుతారు. ఆ కొట్టుకు వచ్చేవారంతా రోజూ పనిపాటలు చేసుకొని, ఏ పూట వెచ్చం ఆ పూట కొనుక్కునే శ్రామిక జనం...

వజ్రం దృష్టి ఇంతలో ఎరికిలోళ్ళు అమ్మటానికి తీసుకొచ్చిన ఈతాకు చాపల మీద పడింది.

తన గుడిసెలో పడుకోడానికి కనీసం చింకి చాపయినా లేదు. చిరిగిపోయిన పాత కుళ్ళు చీరొకటి కింద నేల మీదేసుకుని రాత్రుళ్ళు మునగదీసుకుని పడుకుంటుంది.

"ఇయ్యాళ సీకటడ్డాక ఆ మిసను కొట్టాయన చిలుకు రయిక కుట్టి తెత్తానన్నాడు. పాపం, గాయన్ని ఆ కింద నేల మీద తన కంపు సీరేసి..."

'ఛీ ఛీ!' అనుకుంది. తన దరిద్రానికి తన మీద తనకే అసహ్యం వేసింది.

'... గంత ఖరీదయిన చిలుకు రైక వూకే ఇచ్చే పాపం ఆ మిసినాయిన నా గుడిసకొత్తే కనీసరం సాపయినా లేపోతే ఎట్టా?...

తనలో తాను నవ్వుకుంది...

ఈతాకు చాప బేరం చేసింది. ఆ ఎరికల్ది అరిచి గీపెట్టినా ఆరణాలు కంటే తక్కువకు ఇవ్వనంది.

'ఓలమ్మో, గింత కరీదా?' అనుకుంది. మళ్ళీ ఆ 'మిసనాయన' గెప్తికొచ్చాడు. ఆ చిలుకు రైక కళ్లల్లో మెదిలింది. సర్లే అనుకొని ఆరణాలు పెట్టి కొత్త చాప కొంది. ఆ వారకు నూకలు పావుశేరే కొంది.

కొత్త చాప చంకన పెట్టుకొని గుడిసెకి బయలుదేరింది...

నేను సాయంత్రం ప్రవేట్నుంచి వస్తోంటే, బి.వి. రావు "ఏమేయ్ రామూ! రావే, రారా!" అని చప్పట్లు కొట్టి పిలిచాడు.

అతడు చాలా వుషారుగా వున్నాడు. వూరికే ముసిముసి నవ్వులు నవ్వుతున్నాడు.

"ఏంటి చాలా వుషారుగా వున్నావు?" అని అడిగా.

"ఆ మామిడి టెంకల్ది ఏం చేసిందో తెల్సా?" అన్నాడు.

ఏం చేసిందో నా కెలా తెలుస్తుంది? అదే అన్నాను.

మంచి వుషారు కబుర్లు చెపుతున్నప్పుడు అతని కంఠం వింతగా మారిపోతుంది. కీకీ మంటూ నవ్వుతూ, కావాలని సన్న గొంతుతో మాటాడుతాడు. వింటానికి సరదాగానే వుంటుంది.

ఇప్పుడు కూడా సన్న గొంతుతో, "దానమ్మ ఆ టెంకల్ది నేనొత్తానని కొత్త చాప కొందంట! పొద్దుణ వచ్చి — మొఖం ఇంత చేసుకొని, 'అదేంటండీ, గుడిసెలో సాప కూడా లేపోతే, మీరొత్తారని కొత్త సాప కూడా కొన్నాను!' అంది" అంటూ పడీ పడీ నవ్వాడు.

"కొత్తసాప పర్చుకొని రేతిరి పొద్దుపొయ్యేదాకా తెరిచి పెట్టుకొని కూకుందంట గురువా! బలే సేశారే అంటూ తెగ ఇదైపోయింది గురువా!" చేతులు కొట్టుకుంటూ తెగ నవ్వాడు.

"మరెందుకెళ్లలేదు?" ఆశ్చర్యంగా అడిగాను.

"దీనల్లి..., ఎల్లక ఎల్లక ఆ కంపు ముండ దగ్గర కెళ్ళమంటావా గురువా! నీయమ్మ, ఇంత బతుకు బతికి ఇంటెనకమాల సచ్చినట్ను, నీయమ్మ ఆ టెంకలేరుకునే దాన్నా..." అని నవ్వాడు.

"వెళ్ళనోడివి ఆశ పెట్టావెందుకు?" అన్నాను.

"వూరికేనే! కొలతలు తీసుకుంటున్నట్లు వంక పెట్టి అట్టన్నా దానివి కాసేపు..." పెద్ద ఘనకార్యం చేసినట్లు చెప్పాడు.

మీకు ముందే చెప్పాగా, 'చే వ' తక్కువ 'నోటి రంకుగాడ'ని నాకు ఆ వజ్రం మీద చాలా జాలి వేసింది. ఒంటి మామిడి చెట్టు కింద వంటరి గుడిసెలో వంటరిగా, నిశబ్ద నిశీధిలోకి ఎదురు చూపులు చూస్తూ కూర్చున్న వజ్రం జాలిమొఖం నా మనస్సులో మెదిలింది...

"వెళ్ళకపోతే మానే, ఆ రవికన్నా కుట్టి ఇవ్వక పోయావా?" అన్నాను.

బూతర్థం వచ్చేటట్లు హస్తభంగిమ చేసి, "వూరికే మీద చెయ్యివేసినందుకే మంచి సిల్కు గుడ్డ దొబ్బపెట్టమంటావా? బలేవాడివే గురువా?..." అన్నాడు.

నేనింకేం మాటాడలేదు.


## సాక్షులున్నారు!

"ఆ విధంగా నా క్లయింట్‌ని ఆమె భర్త అయిన ర: శంకరం రోజూ ముఖంపైనా, వొళ్ళంతా సిగరెట్‌తో కాల్చి హింసించేవాడు..." వాదిస్తున్నాడు — కోర్టులో లాయర్ లక్ష్మీకాంత్.

"ఏదీ? ఆమె ముఖంపై ఒక్కచోటైనా కాలిన గుర్తు కనపడదే మరి!" — ఆశ్చర్యంగా అడిగాడు జడ్జి.

"గుర్తులతో పనేంటి మిలార్డ్! ఇది 'నిజం' అని చెప్పటానికి నలుగురు సాక్షులున్నారు" చెప్పాడు లాయర్.

—గెంటేల శ్రీనివాస్ అన్నవరం




17-7-92 ఆంధ్రజ్యోతి వారపత్రిక